# సమతుల్యం

ప్రకృతి సమతుల్యంతో ఉంటుంది. మీరు సమతుల్యతను నాశనం చేయలేరు. మంచి-చెడు ఈ రెండు వ్యతిరేకాలు ఎల్లప్పుడూ సమతుల్యంగా ఉంటాయి. మీరు ఒక దానిని నాశనం చేస్తే, వ్యతిరేకమైనది కూడా నశిస్తుంది. ఇది లోతైన ప్రకృతి నియమం. ప్రపంచంలో చెడు లేకుంటే మంచి కూడా ఉండదు. పాపాత్ముడు లేకుంటే పుణ్యాత్ముడు కూడా ఉండడు. పుణ్యాత్ముడు పాపాత్ముడికి వ్యతిరేకంగా ఉంటూ ఒకరి మీద మరొకరు ఆధారపడి ఉంటారు. కాబట్టి కేవలం మంచిగా ఉండే ప్రపంచాన్ని సృష్టించడం అసంభవం. ఈ ప్రయత్నం అనేది ఎన్నటికి ఫలించదు. ఎందుకంటే ఇది ప్రాథమికమైన సమతుల్య నియమాన్ని తిరస్కరిస్తున్నది కనుక.

మీరు కేవలం మంచిగానే ఉండాలని గట్టిగా ప్రయత్నిస్తే, అప్పుడు 2 విషయాలు సాధ్యమౌతాయి. మీరు మంచిని బలమైనదిగా తయారు చేయవచ్చు, అప్పుడు చెడు కూడా మంచికి తగ్గట్టుగా బలాన్ని పుంజుకుంటుంది. లేదా మీరు చెడును నాశనం చేయాలని ప్రయత్నించవచ్చు, అప్పుడు మీరు బలంగా తయారు చేయాలనుకునే మంచి కూడా నాశనం అవుతుంది.

జీవితం సమతుల్యమైనది. కాబట్టి కేవలం మంచిగా ఉండాలనుకోవడం అనేది వ్యర్థ ప్రయత్నం. అంటే ఇక్కడ నేను కేవలం చెడుగా ఉండమని కూడా చెప్పడం లేదు. ఎందుకంటే అప్పుడు కూడా సమతుల్యత నాశనం అవుతుంది కనుక. ఆధ్యాత్మికత అంటే చెడుకు వ్యతిరేకంగా మంచిని సృష్టించడం కాదు. ఆధ్యాత్మికత అంటే సమతుల్యమైన ప్రపంచాన్ని సృష్టించడం. అందులో మంచి మరియు చెడు రెండూ వాటినవి ఎల్లప్పుడూ సమన్వయ పరుచుకుంటాయి.

ఒక వేళ ఎవరైనా మంచి ప్రపంచాన్ని సృష్టించాలని సంకల్పిస్తే, దానికి తగ్గట్టుగా మరొకరు చెడ్డ ప్రపంచాన్ని సృష్టించాలని తప్పక సంకల్పించాలి. ఎందుకంటే పూర్తి శక్తిని కాకుండా అందులో కొంత భాగాన్నే ఎంపిక చేసుకున్నారు కనుక. స్వచ్ఛమైన శక్తికి రూపం లేదు. అందులో మంచి-చెడు-తటస్థం లేదా తమో-రజో-సత్వ గుణాలు మూడు సమపాళ్ళలో ఉంటాయి. సమపాళ్ళలో ఉండడమే కాకుండా ఏక శక్తిగా ఉంటుంది. కాని మనసు దీనిని మూడు ముక్కలుగా విభజించి, మూడు విడిగా ఉన్నట్టు, ఒకదానికి మరొకటి శత్రువులని చూపిస్తుంది. ఈ మూడు వ్యక్తీకరణలనే మాయ అని కూడా అంటారు. కాబట్టి ఎవరైనా ఒక భాగాన్ని ఎంపిక చేసుకుంటే, అంటే మంచిని మాత్రమే ఎంపిక చేసుకుంటే, మిగతా రెండు భాగాలను అంటే చెడుని, తటస్థాన్ని తప్పకుండా ఇతరులు ఎంపిక చేసుకోవాలి. లేకుంటే ఎవరి సంకల్పం నెరవేరదు.

కాబట్టి మీరు సృష్టికి ఏదో చేస్తున్నానని విర్రవీగకండి. ఎందుకంటే మీరు సంకల్పించిన తర్వాత మిగిలి ఉన్న రెండు భాగాలను ఎవరైనా ఎంపిక చేసుకున్నప్పుడే మీ సంకల్పం నెరవేరుతుంది కనుక. కాబట్టి మీ సంకల్పం వలన సృష్టికి పనిని కల్పించకండి. ఎందుకంటే సృష్టి సమతుల్యతను నిలబెట్టుకోవడానికి, మిగిలిన శక్తిని ఇతరుల మనసులోకి పంపించడానికి పని చేయాల్సి వస్తుంది.

కాని ఎవరు ఏమైతే నాకేంటి నేను కేవలం మంచినే కోరుకుంటానని అనుకుంటే అది కూడా ఎల్లప్పుడు పనిచేయదు. ఎందుకంటే సృష్టి ఆ తర్వాత చెడు మరియు తటస్థానికి సంబంధించిన ఆలోచనలను మీకు పంపిస్తుంది. మీరు రాగ-ద్వేషాలలో, కర్మ చక్రంలో ఇరుక్కొని ఉన్నారు కనుక మీ స్థితికి సరిపడే వాటిని తప్పకుండా ఆకర్షిస్తారు. కాబట్టి దీనిని బాగా అర్థం చేసుకోండి.

ఒక మనిషి మంచి-చెడు-తటస్థానికి అతీతంగా చేరితే, ఆ మనిషి ఒక యోగిలా తయారవుతాడు. ఇతను సమతుల్యంతో ఉంటాడు. అంతరంలో వాటి మధ్య లోతైన సమతుల్యత ఉంటుంది. అతను సృష్టికి ఎలాంటి పనినీ కల్పించడు, ఎందుకంటే అతను భాగాన్ని ఎంపిక చేసుకోడు కనుక. ఎంపిక చేసుకుంటే అన్నింటినీ ఎంపిక చేసుకుంటాడు, లేదా ఎంపిక చేసుకోకుండా ఉండిపోతాడు, లేదా స్వచ్ఛమైన శక్తిని ఉన్నది ఉన్నట్టుగా ఉపయోగించుకుంటాడు. అతను సృష్టికి అతీతంగా ఉంటాడు. కాబట్టి సృష్టి పంపించే ఆలోచనలు తప్పక స్వీకరించవలసిన అవసరం అతనికి ఏర్పడదు.

ఎప్పుడైతే వ్యతిరేకాలు సమతుల్యంతో ఉంటాయో, మీరు వాటిని అధిగమిస్తారు. ఉదాహరణకు మీరు కేవలం ఆరోగ్యాన్ని లేదా అనారోగ్యాన్ని లేదా తటస్థాన్ని అనుభూతి చెందుతున్నట్లయితే మీరు అసమతుల్యంగా ఉన్నట్టు. మీరు స్వచ్ఛమైన శక్తిని శరీరంలో అనుభూతి చెందితేనే సమతుల్యంగా ఉన్నట్టు. మీరు ఆరోగ్యంగా ఉన్నట్టు అనుభూతి చెందటం అంటే ద్వంద్వంలోని ఒకవైపు అంచునకు కదిలినట్టు. అప్పుడు మీరు తప్పకుండా అనారోగ్యం పాలౌతారు. దీనిని గుర్తుపెట్టుకోండి!

ఇది ప్రతీ రోజు జరుగుతుంది, కాని మీకు దాని పట్ల ఎరుక ఉండదు. మీరు సంతోషంగా ఉన్నారని అనుభూతి చెందిన వెంటనే, సంతోషమనేది అంతమౌతుంది. మీరు దేని పట్లనైనా ఎరుకను పొందారంటే, మీరు చిట్టచివరి అంచునకు కదిలినట్టు. కాబట్టి తిరిగి రండి. అసమతుల్యతను సరిచేయండి. సమతుల్యతను తిరిగి పొందాలంటే, వ్యతిరేకమైన దాని వైపు ప్రయాణించాలి, అలాగే వాటి మధ్య మిత్రత్వాన్ని సృష్టించాలి, ఆ తర్వాత ఏకం చేయాలి.

తాడు మీద కర్ర పట్టుకుని నడిచే మనిషి కుడి నుంచి ఎడమకి, ఎడమ నుంచి కుడికి ఒంగుతూ సమతుల్యతను కాపాడుకుంటూ ముందుకు సాగుతాడు. అలాగే మీరు కూడా మంచి నుండి చెడుకి - చెడు నుంచి మంచికి, ఆరోగ్యం నుంచి అనారోగ్యానికి మరియు అనారోగ్యం నుంచి ఆరోగ్యానికి

నిరాటంకంగా ఎరుకతో కదులుతూ ఉండండి. అప్పుడు ద్వంద్వ శక్తులు, ఒకదానిని మరొకటి నాశనం చేసుకోవాలని ప్రయత్నిస్తూ శక్తిని వృధా చేయకుండా, కలిసి కట్టుగా అభివృద్ధి చెందుతూ స్వచ్ఛంగా తయారవుతాయి. ఇలా సాధనను కొనసాగిస్తే మీరు ఆ రెండింటి మధ్యలో ఉన్న తటస్థ స్థితికి చేరుతారు. ఆ తర్వాత మీరు సాధనను కొనసాగిస్తే మంచి-చెడు-తటస్థానికి అతీతంగా చేరుతారు.

యోగి తాడు నుంచి కిందికి దిగి ఉన్నవాడు. అతను కుడి నుంచి ఎడమకి పయనించాలనే విషయాన్ని పట్టించుకోడు. అతను మంచి-చెడు-తటస్థానికి అతీతంగా చేరినవాడు. ఆధ్యాత్మికత అంటే అధిగమించడం. యోగికి తెలుసు: చెడును నాశనం చేయలేమని, ఎందుకంటే అది సమతుల్యతలోని భాగం కనుక; మంచి అనేది ఒంటరిగా ఉండలేదు, రెండూ అవసరమని; వ్యతిరేకాలు ఉండడం వల్లనే ఈ ఉనికి సజీవంగా ఉంటుందని; కష్టం తర్వాత సుఖం, సుఖం తర్వాత కష్టం తప్పక వస్తాయని. వీటిని గుర్తించిన యోగి వాటికి అతీతంగా చేరుతాడు. ఎంపిక అనేదే చేసుకోడు. చెడుకు వ్యతిరేకంగా మంచిని ఎంపిక చేసుకోడు, ఎందుకంటే అలా చేస్తే, తర్వాత తాను మంచికి వ్యతిరేకంగా చెడును కూడా ఎంపిక చేసుకోవలసిన పరిస్థితి తప్పక ఏర్పడుతుందని అతనికి అనుభవపూర్వకంగా తెలుసు కనుక. మీరు ఒక దిశ వైపు పయనిస్తే, మీరు ఆ తర్వాత తప్పక దానికి వ్యతిరేక దిశవైపు కూడా పయనించాల్సి వస్తుంది.

మీరు ఎంత మంచి పట్ల ఎరుకను కలిగి ఉంటారో, మీరు అంతగా చెడును కూడా కనుక్కుంటారు. అంటే మీరు దేనిని తిరస్కరిస్తారో మీరు దానిని కూడా సృష్టిస్తారు. కాబట్టి మీరు ఏది చేసినా అది రెండు వైపులా కదులుతుంది. రెండు వైపులా ఒకే సారి వృద్ధి చెంది సమతుల్యత అనేది ఎల్లప్పుడూ ఏర్పడుతుంది.

అంటే మీరు ఎంత మంచి వారైతే అంత చెడు కూడా చేస్తారు. అనగా దానికి తగ్గ చెడును గుర్తించి దానిని విమర్శిస్తూ ద్వేషిస్తూ ఉంటారు. బాహ్యంగా చెడు చేయకున్నా కేవలం ద్వేషించడం కూడా చెడు కర్మే అవుతుంది. కనుక ద్వేషించినందుకు ఫలితంగా చెడును తిరిగి పొందుతారు. ఇతరులకు మీరు ఏది ఇస్తే దానినే తిరిగి పొందుతారు. మీరు రాగ-ద్వేషాలకు అతీతంగా చేరినప్పుడే మీరు స్వచ్ఛమైన శక్తిని అందరికీ పంపిస్తారు, దానినే తిరిగిపొందుతారు.

ఆధ్యాత్మికత  అనేది ధనిక లేదా బీద ప్రపంచాన్ని నిర్మించాలని చూడదు, అది సమతుల్యంతో ఉన్న ప్రపంచాన్ని నిర్మిస్తుంది. దీనిని అర్థం చేసుకోవడానికి ప్రయత్నించండి. ధనికుడు కాదు పేదవాడు కాదు, సమతుల్యంతో ఉన్న ప్రపంచం. అందులో ఎవరు కూడా పేదరికం పట్ల ఎరుకను కలిగి ఉండరు,

అలాగే ధనికం పట్ల కూడా ఎరుకను కలిగి ఉండరు. అంటే ఈ రెండు వ్యతిరేకాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలుసుకుంటారు. ఇక మీకు సాధ్యమయ్యేది, వాటిని అధిగమించడం.

ఉదాహరణకు రోగాలతో యుద్ధం చేయడానికి అనేక రకాల పద్ధతులను కనుక్కున్నారు. కాని మునుపటి కంటే ఎక్కువగా మనిషి అనారోగ్యంతో ఉంటున్నాడు. ఎందుకు ఇలా జరుగుతోంది. మందులు కనుక్కోవడంలో ఎదుగుదల వచ్చినప్పుడు, దానికి తగ్గట్టుగా అనారోగ్యం కూడా ఎందుకు ఎదుగుతోంది? ఇలా ఎందుకు జరుగుతోందంటే, జ్ఞానం పెరిగితే దానికి తగ్గట్టుగా అజ్ఞానం కూడా తప్పకుండా స్థిరపడుతుంది. ఒకవేళ ఆరోగ్యం ఎదిగితే, అప్పుడు అనారోగ్యం కూడా వృద్ధి చెందుతుంది. మీరు మంచిగా తయారయితే, ఎక్కడో ఎవరో తప్పక చెడుగా తయారవుతారు. ఇక్కడ ఎలాంటి తప్పనేది జరగటం లేదు, ఇక్కడ ప్రపంచం ఎల్లప్పుడూ తనను తాను సమతుల్యంతో ఉంచుకుంటోంది.

కేవలం మంచి వాళ్ళతో ప్రపంచం సజీవంగా ఉండలేదు. ఒక వేళ ఉంటే ఆ ప్రపంచం చిరాకుగా ఉంటుంది. జీవితం అనేది ఎల్లప్పుడూ వ్యతిరేకాలతో నిండి ఉంటుంది. వ్యతిరేకాలు కలిసి ఉండడం ద్వారానే  కొత్త సామర్థ్యాలు ఏర్పడుతాయి. ఆధ్యాత్మికత అంటే వ్యతిరేకాలలో ఏదో ఒక దానిని ఎంపిక చేసుకోవడం కాదు. ఆధ్యాత్మికత అంటే వ్యతిరేకాలను అర్థం చేసుకోవడం మరియు ఎంపిక చేసుకోకుండా ఉండే దృక్పధాన్ని నేర్చుకుని దానిలో స్థిరంగా ఉండడం.

ఆధ్యాత్మికమైన వ్యక్తి ఎంపిక చేసుకోకుండా జీవిస్తాడు. అతను అనారోగ్యంతో ఉంటే, దానిలో సురక్షితంగా ఉంటాడు. అతను ఆరోగ్యం కోసం తాపత్రయ పడడు. అతను ఆరోగ్యంతో ఉంటే, దానిలో హాయిగా ఉంటాడు. దాని పట్ల ఎరుకను కలిగి ఉండడు. అతని వద్దకు ఏది వస్తే దానిని దివ్యంగా అనుభవిస్తాడు. దేనినైనా దివ్యంగా అనుభవిస్తే, అది దానంతట అదే ఎదుగుతుంది. కనుక అతను అనుభవించడం మీదనే దృష్టిని నిలుపుతూ ఎలాంటి ఎంపిక చేసుకోకుండా వ్యతిరేకాల మధ్య సులభంగా ప్రయాణం చేస్తాడు. మెల్లి మెల్లిగా అతని కదలికలు తగ్గుముఖం పడతాయి. ఇలా సాధనను కొనసాగిస్తే, అతను అటూ-ఇటూ కదలాల్సిన అవసరం ఉండదు, ఎందుకంటే అన్నీ వాటంతట అవే జరుగుతాయి కనుక. ఇది ఎంపికను వదిలేయడం ద్వారా సంభవిస్తుంది. ఎంపిక చేసుకుంటే మీరు కదులుతారు, అలాగే వ్యతిరేకాన్ని సృష్టిస్తారు.

ఇది మీకు విచిత్రంగా అనిపించవచ్చు, కాని మీరు మంచిగా ఉండాలని ప్రయత్నిస్తే, మీరు తప్పక చెడ్డవారిగా తయారవుతారు. కాబట్టి కష్టంగా అనిపించినప్పటికీ ఎంపిక చేసుకోకుండా ఏది జరుగుతున్నా అది జరగడానికి అనుమతించండి. కోపం వస్తే, అది సంభవించడానికి అనుమతించండి. ఎంపిక చేసుకోకండి. ప్రేమ సంభవిస్తే, అది సంభవించడానికి అనుమతించండి, ఎంపిక చేసుకోకండి. ఇలా

చేస్తే తప్పక ఒక రోజు వస్తుంది, కోపం మరియు ప్రేమ రెండూ కూడా సంభవించని స్థితి. కనుక అన్నింటినీ ఎంపిక చేసుకోండి లేదా దేనిని ఎంపిక చేసుకోకండి. మీరు భాగాన్ని మాత్రమే ఎంపిక చేసుకుంటే, అప్పుడు మీరు మంచి-చెడు అనే చక్రంలో ఇరుక్కుంటారు.

** ఈ లింక్‌ని క్లిక్ చేసి ఆడియోలు వరుసగా వింటే మరియు టాపిక్స్ చదివితే, మీకు న్యూఎనర్జీ-అద్వైతం కాన్సెప్ట్ స్పష్టంగా అర్థమవుతుంది. [http://darmam.com/important-topics.html](http://darmam.com/important-topics.html)

## విరాళాలు

ఈ న్యూ ఎనర్జీ కాన్సెప్ట్‌ను ఆచరించి లబ్ధి పొందినవాళ్ళు మరెవరైనా విరాళాలు ఇవ్వదల్చుకుంటే, ఈక్రింద చెప్పిన బ్యాంక్ ఎకౌంట్‌లో డబ్బులు వేయగలరు. మీ సహాయం న్యూ ఎనర్జీ జ్ఞానాన్ని చాలామందికి పంచడంలో మాకు ఉత్తేజాన్ని, ప్రోత్సాహాన్ని అందిస్తుంది. A/C Detalis: P.Sreedhar, SBI A/C No: 30603897922, Branch: Hanumakonda, IFSC Code: SBIN0003422. Mobile No: 9390151912. This number also has googlePay and PhonePe.

## ధ్యానం చేసే విధానం

సుఖాసనంలో కూర్చుని లేదా పడుకుని, కళ్ళు రెండూ మూసుకుని, సహజంగా జరుగుతున్న "ఉచ్ఛ్వాస-నిశ్వాస"లను మీరు ప్రశాంతంగా హాయిగా నిశ్చలంగా ఉంటు గమనించండి. ఆలోచనలు వస్తున్నా వాటితో మీరు చురుకుగా పాల్గొనకుండా, కేవలం వాటిని గమనిస్తూనే శ్వాస మీద ధ్యాస పెట్టండి. ఇలా ప్రశాంతంగా గమనిస్తూ ఉంటే శ్వాస క్రమ క్రమంగా చిన్నదవుతూ భ్రూమధ్యంలో అంటే మూడవ కన్ను వద్దకు తనంతట తాను సహజంగా చేరుకుని ఆగిపోతుంది. అప్పుడు ఆలోచనా రహిత స్థితి సహజంగా లభిస్తుంది. దీని వలన ఇక్కడే అనంతంగా ఉన్న న్యూ ఎనర్జీ మీలోకి ప్రవేశిస్తుంది. అలాగే మీకు ఆత్మ జ్ఞానం కూడా లభిస్తుంది. న్యూ ఎనర్జీ సహాయంతో జ్ఞానాన్ని ఆచరిస్తే, ఆలోచనలతో సహా మీలోని భాగాలన్నీ ఎదిగి దివ్యమైన శక్తులుగా పరివర్తన చెందుతాయి. అలాగే దైవంతో మిమ్మల్ని కలిపే సామర్థ్యం న్యూ ఎనర్జీకి ఉండడం వలన, మీరు దివ్య-మానవుడిగా పరివర్తన చెంది ఆనంద స్థితిలో ఉండిపోతారు. ఈ ధ్యానాన్ని ఎవరైనా, ఎప్పుడైనా, ఎక్కడైనా, ఏ సమయంలోనైనా, ఎంత సమయమైనా చేసుకోవచ్చు. ప్రతిరోజు కనీసం 30 నిమిషాలైనా ధ్యానం చేయండి. అలాగే మీరు ఏ పని చేస్తున్నా, ఆ పనిని శ్వాస మీద ధ్యాస పెడుతూ చేయండి. ఇలా పనిని మరియు ధ్యానాన్ని కలిపి చేయడం వలన ఆ పనులలో కూడా సృజనాత్మకత నెలకొంటుంది. దీని వలన ఆ పనులను ప్రశాంతంగా, సరదాగా, ఆడుతూ-పాడుతూ, ఎలాంటి అలజడి లేకుండా చేయగలుగుతారు.